ఐదో వార్డు ఇషాక్‌కాలనీలో నెలకొరిగిన భారీ వృక్షం, పరిశీలిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీశ్

అడ్డగుట్టలో చెట్టు విరిగిన ప్రాంతంలో సహాయక చర్యలను ముమ్మరం చేస్తున్న తుకారాంగేట్ సీఐ శంకర్, బీఆర్ఎస్ నాయకులు

మెట్టుగూడలో విరిగిపడిన చెట్టు

మారేడ్‌పల్లిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీహాల్ సమీపంలో నెలకొరిగిన భారీ వృక్షం

జోరువాన

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం
- ఇబ్బందులు పడిన ప్రజలు
- పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, అధికారులు
- ముమ్మరంగా సహాయక చర్యలు
- పాల్గొన్న అత్యవసర బృందాలు

బస్తీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

రసూల్‌పురా బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీగణేశ్

బొల్లారం, సెప్టెంబర్ 1: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండో వార్డు రసూల్‌పురాలో ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సికింద్రాబాద్ తహసీల్దార్ అశోక్‌నాయక్‌తో కలిసి పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసర సమయంలో తప్ప ఎవరూ బయటికి రావొద్దని సూచించారు. వరద నీరు విపరీతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు అత్యవసర బృందాన్ని అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట, సెప్టెంబర్ 1: మూడు రోజులుగా నిర్విరామంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడ్డగుట్ట, మెట్టుగూడ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్లు లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసూరి సునీత రమేశ్ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. అడ్డగుట్ట బస్టాప్ వద్ద ప్రధాన రోడ్డు మార్గంలో చెట్టు విరిగింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి వెంటనే అధికారులను అప్రమత్తం చేసి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. వెంటనే అక్కడి చేరుకున్న తుకారాంగేట్ సీఐ శంకర్ నాయక్ అధికారులతో కలిసి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా దగ్గరుండి చర్యలు తీసుకున్నారు. మెట్టుగూడ వై జంక్షన్ వద్ద భారీ చెట్టు కూలింది. కార్పొరేటర్ రాసూరి సునీత అధికారులతో మాట్లాడి వెనువెంటనే తొలగించేల చర్యలు తీసుకున్నారు.

వర్షపు నీరు రోడ్లపై నిల్వకుండా..

అమీర్‌పేట్: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లపై నీరు నిల్వకుండా జలమండలి అధికారులు ఎక్కడికక్కడ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆదివారం ఉదయం జలమండలి డైరెక్టర్ (ఆపరేషన్స్) విజయ రావు సహా సీజీఎం ఎం.ప్రభు, జీఎం హరిశంకర్, డీజీఎం వంశీకృష్ణ అమీర్‌పేట్‌లోని లీలానగర్, ఎస్ఆర్‌నగర్, ఈస్ట్ శ్రీనివాస్‌నగర్ ప్రాంతాల్లో వరదనీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అక్కడ ఉన్న నాలాల పరిస్థితులను సమీక్షించారు. గతంలో జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ విభాగాలు సూచించిన మేరకు వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద ఏర్పాటు చేసిన సేఫ్టీ గ్రిల్స్‌ను కూడా ఉన్నతాధికారులు పరిశీలించారు. ముఖ్యంగా అధిక వర్షాలతో డ్రైనేజీ సమస్యలు తలెత్తుకుండా అధికారులు అన్ని ఔట్‌లెట్ల దగ్గర పరిస్థితులను సమీక్షించారు. పూడికలు చేరిన పాయింట్లను గుర్తించి వెంటనే తొలగింపు పనులను చేపడుతుండడంతో రోడ్లపై మురుగు ప్రవాహం తగ్గింది. జలమండలి ఉన్నతాధికారులు స్వయంగా వీధుల్లోకి వచ్చి పరిస్థితులను సమీక్షిస్తుండడం పట్ల ఎస్ఆర్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద సేఫ్టీ గ్రిల్స్ పరిశీలిస్తున్న అధికారులు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం..

మారేడ్‌పల్లి: కంటోన్మెంట్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కురిసిన వర్షానికి ప్రజలందరూ ఇండ్లకే పరిమితమయ్యారు. మారేడ్‌పల్లి, రెజిమెంటల్‌బజార్, మహేంద్రహిల్స్, అంబేద్కర్‌నగర్, పికెట్, కార్ఖానా లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. మారేడ్‌పల్లి ఐదో వార్డు ఇషాక్‌కాలనీలో రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షం నేలకొరిగింది. జీహెచ్ఎంసీ, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది వెంటనే సహాయక చర్యల్లో పాల్గొన్ని చెట్టును తొలగించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీశ్ బస్తీ, కాలనీల్లో పర్యటించారు. ఇషాక్ కాలనీలో చెట్టు కూలి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వెంటనే రావుల సతీష్ బోర్డు అధికారులకు, విద్యుత్ సిబ్బందికి సమాచారం అందజేసి సమస్యను పరిష్కరించారు. అదేవిధంగా మోండా డివిజన్ లోని పలు లోతట్టు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక పర్యటించారు.

అధికారులతో కలిసి షాబాద్‌గూడలో పర్యటిస్తున్న కార్పొరేటర్ హేమ

బోయిన్‌పల్లిలోని పలు కాలనీల్లో భారీ వృక్షాలు విరిగిపోయిన నేపథ్యంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి కంటోన్మెంట్ బోర్డు, విద్యుత్ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేశారు

ముంపు ప్రాంతాలపై దృష్టిసారించాలి..

అడ్డగుట్ట: అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ నాలాలు, ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించాలని బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. ఆదివారం మెట్టుగూడలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైందని, అన్నివిభాగాల అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేశ్‌ముదిరాజ్, వనమాల శ్రీనివాస్, శ్రీనాథ్‌ముదిరాజ్, ప్రతాప్‌కుమార్, సాయి పాల్గొన్నారు.

కార్పొరేటర్ హేమ పర్యటన..

సికింద్రాబాద్: వర్షా ప్రభావిత ప్రాంతాల్లో అధికారులతో కలిసి సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ పర్యటించారు. ఇందులో భాగంగా షాబాజ్‌గూడలో భారీ వృక్షం పడిపోయింది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ డీఆర్ఎఫ్ టీమ్‌కు సమాచారం అందించి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బ్రాహ్మణ బస్తీలో పర్యటించారు. మ్యాన్ హోల్స్‌ను పరిశీలించారు. తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఎవరు బయటికి రాకూడదని, పిల్లలను జాగ్రతగా గమనిస్తూ ఉండాలని సూచించారు. ఎలక్ట్రికల్ పోల్స్ లాంటి వాటిని తాకకుండా జాగ్రత వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారని, ఎప్పటికప్పుడు వర్షా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సికిందరాబాద్: సీతాఫల్‌మండి పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ హేమ సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడ్డ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలపడంతో, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖ అధికారులు అప్రమత్తం అయినట్లు వివరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 1: సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ సూచించారు. అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ మున్సిపల్ డివిజన్ల పరిధిలోని వర్షాలపై జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, ఏఈ, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ అధికారులతో సంప్రదించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మాన్సూన్ ఎమర్జెన్సీ టీంలను అన్ని డివిజన్ల వారీగా ఏర్పాటు చేశామని, భారీ వర్షాలు కురుస్తునందున ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, స్తంభాలు, గోడల వద్ద ఉండొద్దని విద్యుత్ స్తంభాలు, స్విచ్ బోర్డుల వద్ద జాగ్రత్తగా ఉండండి అని చెప్పారు. నాలాల పరీవాహక బస్తీలు, కాలనీల వారు జాగ్రత్తగా ఉండాని చెప్పారు. డ్రైనేజీలు, మ్యాన్ హోల్స్ విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని చెప్పారు. అత్యవసరమైతే తప్ప బయటకురావొద్దన్నారు. కార్పొరేటర్లు, నేతలు ప్రజలకు అందుబాటులో ఎల్ల వేళలా అందుబాటులో ఉంటారన్నారు. సీతాఫల్‌మండి లోని తమ కార్యాలయం నిరంతరం వరద పరిస్థితలను పర్యవేక్షించి, అత్యవసర సందర్భాల్లో ప్రజలకు అందుబాటులో నిలిచేలా ఆదేశాలు జరీ చేశామని వెల్లడించారు.

మాతృమూర్తికి అశ్రునివాళి

మంచికి, మమతానురాగాలకు
మారుపేరుగా నిలిచి
ఆదరణ అనుబంధాలతో అందరినీ అలరించి,
అన్ని వేళలా మా సుఖాన్ని కోరుకున్న మీరు
మా నుండి భౌతికంగా దూరమై
నేటికీ 24 వసంతాలు గడిచినా మీ జ్ఞాపకాలు
నేటికీ మా మదిలో మెదులుతూనే ఉన్నాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మీ
25వ వర్ధంతి సందర్భంగా భగవంతున్ని ప్రార్థిస్తూ...
ఎన్నటికీ మరణం లేని స్మృతులతో....

మీ కుమారులు...
సి.హెచ్.మల్లారెడ్డి, (Ex. Minister for LET & WCD Govt. of Telangana)
సి.హెచ్.నరసింహారెడ్డి, సి.హెచ్.గోపాల్ రెడ్డి, BE
మరియు కుటుంబ సభ్యులు
9248727209/9248727210

స్వర్గీయ శ్రీమతి చామకూర చంద్రమ్మ గారు
మరణం : 02-09-1999

CMR GROUP OF INSTITUTIONS HYDERABAD
MALLA REDDY UNIVERSITY HYDERABAD

మెట్టుగూడలో చెట్టుకొమ్మల తొలగింపు చర్యల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాసూరి సునీత రమేశ్

జనజీవనం అతలాకుతలం

బేగంపేట్ సెప్టెంబర్ 1: లష్కర్‌లో రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొటున్నారుఉ. బేగంపేట్‌లోని ప్రకాశ్‌నగర్, బ్రాహ్మణవాడి, మయూరిమార్గ్, అల్లంతోట బావి, ఎక్స్‌టెన్షన్ ప్రాంతాలు జలమయంగా మారాయి. అలాగే రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని డీవీ కాలనీ, నల్లగుట్ట, వెంగళ్‌రావునగర్, చుట్టబస్తీ ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచి స్థానికులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. బేగంపేట్‌లోని ఇండియన్ పెట్రోల్ పంపు, ప్రకాశ్‌నగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకున్నారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది వర్షం నీరు సాఫీగా వేళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా మార్కెట్‌లో రెండు రోజులుగా వ్యాపారాలు సాగక పోవడంతో వ్యాపారులు నష్టాలు చవిచూశారు.

అత్యవసరమైతేనే బయటకు రండి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, బీఆర్ఎస్ నాయకులు క్షేత్ర స్థాయిలో ఉంటూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అత్యవసరమైతే జీహెచ్ఎంసీ సేవల కోసం కంట్రోల్ రూంను సంప్రదించాలని చెప్పారు.

CAUTION NOTICE

General Public hereby informed that, Smt. NOORIA KHATOON W/o Sohel Sardar Khan, R/o 1-10-22,Sardar Residency, Ashok Nagar, Musheerabad,Hyderabad and Mohamed Abdul Khadeer S/o Late Abdul Jabbar Mohammed, R/o 1-7-36/A, Risala Bazar, Azamabad, Musheerabad, Hyderabad entered into an Agreement of Sale-cum-General Power of Attorney Doct.No.709/2024 dt: 22-4-2024 at Sub-Registrar Office, Bowenpally to purchase Premises SCB No.4-21-031 (Part of old no.3/A), admeasuring 535 Sq.yds., with 8-Rooms, situated at Anjanamma Compound, Picket, Secunderabad (hereinafter referred as SAID PROPERTY") with my client Smt.Pyda Uma Devi alias Mohammadi Begum, R/o 16-8-606/200 A-Class, New Malakpet, Hyd, who is 50% holder along with another 50% holder P.Venkateshwar Rao in the SAID PROPERTY. And said Smt.Nooria Khatoon issued a Cheque No.000303 for Rs. 12,50,000/- of ICICI Bank, Himayathnagar Branch dt:18-6-24 on her favour towards part sale consideration .

And Smt.Nooria Khatoon failed to honour the said cheque on stipulated date of 18-6-2024 by issuing stop payment to her banker and after that several times promised to pay cheque amount from 19-6-2024 to 25-7-2024 to Smt.Pyda Uma Devi alias Mohammadi Begum, but all gone vain and a legal notice dated:25-7-2024 issued to Smt.Nooria Khatoon and Sri.Mohammed Abdul Khadeer demanding to pay cheque amount, after receipt of legal notice Smt.Nooria Khatoon requested time for payment for several times but failed to stand upon her promise and not paid the amount till today,resulting heavy loss of time and money to my client. And Sri.Mohammed Abdul Khadeer failed to stand upon his promise to settle the matter. Both Purchasers expressing their inability to pay cheque amount, agreed to come for cancellation of said document but failed to come to Sub-Registrar Office on agreed date, accordingly by operation of clause no. 4 of page no. 7 of said document, power of attorney in said document stands cancelled.

In view of above, my client lost confidence on them and apprehending that, the purchasers by concealing above facts, may enter into any third party transaction and create multiple litigations over the said property, to avoid the same herein issuing this caution notice warning the general public not to enter into any transactions with the said purchasers, inspite of this, any body enters, the same shall be treated as void and not binding on my client.

M/s M.N.R.Associates
M.Narender Reddy, B.A. B.L.(Spl), PG-Cyber Law Plot No.24,Soujanya Colony,Bowenpally,Sec-bad. Ph:9394759735


ఐదో వార్డు సెకండ్ లక్ష్మీనగర్ బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న రామకృష్ణ

తాగునీటి సరఫరాను పెంచాలి

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 1: కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు తాగునీటి సరఫరా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ కోరారు. ఆదివారం బస్తీబాటలో భాగంగా ఐదో వార్డు సెకండ్ లక్ష్మీనగర్ బస్తీలో ఆయన పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో మూడు కల్వర్టుల నిర్మాణం, సీసీరోడ్డు మరమ్మతు, తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణాల విస్తరణ, బోర్‌వెల్ పైప్‌లైన్లు వేయాలని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా సీఎం స్పందించి స్థానికుల దాహార్తిని తీర్చేందుకు చర్యలు చెపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీశ్, విజయ్, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల తయారీ పోటీలు

అమీర్‌పేట్, సెప్టెంబర్ 1: తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో సనత్‌నగర్ మోడల్‌కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలు ఆదివారం జరిగాయి. సంఘం కమ్యూనిటీ హాల్ 'సంస్కృతి'లో జరిగిన పోటీల్లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారులు చక్కటి ఆకృతులను తయారు చేశారు. విభూతి బద్రర్స్ కల్చరల్ సొసైటీ కళాజాత బృందం సభ్యులు మట్టి గణపతి, మహా గణపతి అంశంపై సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఇంట్లో వాడుకునేందుకు ప్లాస్టిక్ బ్యాగులను కాకుండా పర్యావరణ హితమైన జ్యూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థులకు అందజేశారు. మోడల్‌కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధుల కృషి ప్రశంసనీయమని టీజీపీసీబీ సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.నాగేశ్వర్‌రావు అన్నారు. అనంతరం ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందుజేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డి.బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు జేఎస్టీ శాయి, శశితో పాటు కాలనీ ప్రతినిధులు హారిక, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న చిన్నారులతో కాలనీ ప్రతినిధులు

ఎమర్జెన్సీ చిత్రాన్ని నిషేధించాలి

అమీర్‌పేట్, సెప్టెంబర్ 1: త్యాగధనులైన సిక్కులను అరాచకశక్తులుగా చూపిస్తూ రూపొందించిన 'ఎమరెన్సీ' చిత్ర ప్రదర్శనను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉదయం అమీర్‌పేట్ గురుద్వారా ఎదుట సిక్కులు నిరసన ప్రదర్శనకు దిగారు. గురుద్వారా ప్రబంధక్ కమిటీ చైర్మన్ సర్దార్ అజిత్‌సింగ్ ఆధ్వర్యంలో ప్రబంధక్ కమిటీ మాజీ చైర్మన్ బాగీందర్‌సింగ్, ప్రతినిధులు ఇందర్‌జిత్‌సింగ్ తదితరులు పెద్దఎత్తున ప్లకార్డులు ప్రదర్శిస్తూ సిక్కుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్న 'ఎమరెన్సీ' చిత్రాన్ని ఎక్కడా ప్రదర్శించకుండా నిషేధం విధించాలంటూ నినాదాలు చేశారు. దేశం కోసం రక్తం చిందించిన వారిలో మొదటి వరుసలో ఉన్నది సిక్కులేనని, అటువంటి త్యాగాలను దాచిపెట్టి, ఎమర్జెన్సీ నాటి కాలంలో చోటు చేసుకున్న దురదృష్టకర ఘటనలను ఎత్తి చూపుతూ మొత్తం సిక్కు సమాజాన్నే తీవ్రవాద ప్రోత్సాహకులుగా చిత్రీకరిస్తూ పార్లమెంట్ సభ్యురాలు కూడా అయిన కంగనా రనౌత్ నిర్మాణ సారథ్యంలో సిక్కు సమాజాన్ని అరాచక శక్తులుగా చూపుతూ రూపొందించిన ఈ చిత్రం విడుదలను సిక్కు సమాజం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదన్నారు. ఈ మేరకు తెలంగాణలో ఈ చిత్రం విడుదలపై నిషేధం విధించేలా సీఎం రేవంత్ రెడ్డి తగిన చొరవ తీసుకోవాలని సిక్కు సమాజం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.



అమీర్‌పేట్ గురుద్వారా వద్ద నిరసన ప్రదర్శనలో సిక్కులు